RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి 7382966665 7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 167 శుక్రవారం, ఏప్రిల్ 18 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## ఫ్యూచర్ సిటీలో జపాన్ కంపెనీ
## ఇండస్ట్రియల్ పార్క్, 30 వేల ఉద్యోగాలు

**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజే భారీ పెట్టుబడులను ఆకర్షించింది. జపాన్‌కు చెందిన దిగ్గజ సంస్థ మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది.టోక్యోలో మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశలవారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సీఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు



ఒప్పందాలపై సంతకాలు చేశారు.జపాన్ కంపెనీలతోపాటు ఇతర మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు. దీంతో దాదాపు రూ. 5 వేల కోట్లకుపైగా పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలున్నాయి. కాగా, మరుబెనీ ఇండస్ట్రియల్ పార్క్ ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి సారిస్తుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు నైపుణ్య ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనీకి స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్క్ ఇదేనని తెలిపారు. ఈ ఒప్పందంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. జీవనోపాధి మెరుగుపడుతుందని సీఎం రేవంత్ తెలిపారు.తెలంగాణలో పరిశ్రమలకు అనువైన అవకాశాలున్నాయని.. మారుబెనీకి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రధాని మోడీ ఏపీ పర్యటన...
### రాజధాని అమరావతిలో షెడ్యూల్ ఇలా



**అమరావతి:**భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రాబోతున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యా లయం ఆయన పర్యటన షెడ్యూల్ ను ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని అయిన అమరావతి నిర్మా ణాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేయనుంది.ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారునరేంద్ర మోడీ మే రెండవ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుండి బయలుదేరి ప్రధాని మోదీ అమరావతికి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు రాజధాని పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది. ఈ భారీ బహిరంగ సభ కోసం ఇప్పటినుంచే ఏర్పాట్లను మొదలుపెడుతుంది.అమరావతి సచివాలయం వెనుక భాగంలో బహిరంగ సభ వేదికను ఇప్పటికే ఎంపిక చేసిన కూటమి ప్రభుత్వం అక్కడినుండే రాజధాని అమరావతి పున ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

## గ్రూప్ 1 అభ్యర్థులకు హైకోర్టు షాక్..



**హైదరాబాద్, ఏప్రిల్ 17:** తెలంగాణ గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికై.. నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు షాకింగ్ న్యూస్ ఇది. గ్రూప్ 1 పోస్టుల భర్తీ విషయంలో రాష్ట్ర హైకోర్టు సంచలనం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్ 1 నియామక పత్రాలు ఇవ్వొద్దని స్పష్టం చేసింది. అయితే, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్స్ వేరిఫికేషన్ కొనసాగించవచ్చునని హైకోర్టు తెలిపింది. దీంతో గ్రూప్ 1 పోస్టుల భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యం అయ్యేలా కనిపిస్తోంది.

## తెలంగాణలో వర్షం..
## ఉరుములతో కూడిన వానలు..

**హైదరాబాద్, ఏప్రిల్ 17:** తెలంగాణలో రాబోయే 3 గంటల్లో వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం గురువారం వెల్లడించింది. మహబూబ్‌నగర్, కామారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం పలు సూచనలు చేసింది.ఆయా జిల్లాల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తర్ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడుతోంది.. ఆ సమయంలో పిడుగులు సైతం పడతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది. ఇక ఈదురుగాలులు సైతం 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందంది.




## మోదీవి కక్ష సాధింపు చర్యలు..
## మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

**సిద్ధిపేట జిల్లా :** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపణలు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. ఇవాళ(గురువారం) హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ




జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఈడీ కార్యాలయం ఎదుట టీ కాంగ్రెస్ ధర్నాహైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట ఇవాళ(గురువారం) తెలంగాణ కాంగ్రెస్ ధర్నా నిర్వహించనుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. నిన్న దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

## గుడ్ ఫ్రైడే వేళ..
### పాస్టర్లకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం



**అమరావతి:**మరి కొద్ది గంటల్లో గుడ్ ఫ్రైడే ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఈ పండుగను జరుపుకోనున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పాస్టర్లకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు రూ. 5వేలు చొప్పున ఇవ్వాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.దీంతో రాష్ట్రవ్యా ప్తంగా 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5వేల చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024 మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ 7 నెలల కాలానికి గాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ.35,000 చొప్పున లబ్ది చేకూరనుంది. సీఎం చంద్రబాబు తీసుకున్న తాజా నిర్ణయంతో పాస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.2023 యువగళం పాదయాత్ర సమయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ..పాస్టర్లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే.. గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు లోకేష్ హామీ ఇచ్చారు.

## రేవంత్ రెడ్డే అధికారంలో ఉండాలి
## కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ :**తెలంగాణలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. హెచ్‌సీయూ భూముల వివాదం చుట్టూ రాష్ట్ర రాజకీయం సాగు తోంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. రేవంత్ చేసిన 10 వేల కుంభకోణం మీద తాము చెప్పిందే నిజమైందని చెప్పారు. సుప్రీంకోర్టు సాధికార కమిటీ హెచ్‌సీయూ భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చిందని వెల్లడించారు.కేటీఆర్ వ్యాఖ్యలుముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యగా కేటీఆర్ ఆసక్తికర విశ్లేషణ చేసారు. ఈ వ్యవహారంలో ఈ రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఉన్నాయన్నారు. అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్న వారికి నిన్నటి సుప్రీం కోర్టు తీర్పు ఒక గుణ పాఠమని పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూముల కోసం పోరాడి న విద్యార్థులు, సామాజికవేత్తలకు అభినందనలు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.

## కాంగ్రెస పార్టీలో
## రెండు రకాల గుర్రాలు

**అహ్మదాబాద్ :** కాంగ్రెస్‌లో నాయకత్వ సమస్యలను ప్రస్తావిస్తూ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం గుజరాత్‌లోని మోదాసాలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీలో రెండు రకాల గుర్రాలు ఉన్నాయి. ఒకరకమేమో రేసుల్లో దౌడు తీసేవి, రెండో రకం పెళ్లిలో ఊరేగింపులకు వాడేవి. కాంగ్రెస్ చాలా సార్లు పెళ్లికి వాడే గుర్రాలను రేసులకు, రేసు గుర్రాలను పెళ్లిళ్లకు



పంపుతోందని కొందరు నాతో చెబుతు న్నారు. ఇప్పుడా పరిస్థితిని సరిచేయాలి" అని రాహుల్ పేర్కొన్నారు. ఇకపై సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు బీజేపీతో అంటకాగు తున్నారని, అలాంటి వారిని గుర్తించి బయటికి పంపాల్సి ఉందన్నారు. పార్టీలో అంతర్గతంగా మార్పు లు రావాల్సి ఉందని ఆయన చెప్పారు.

# మేడే ను జయప్రదం చేయండి...

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి .**



**మనప్రజాప్రతినిధి//జనగామ:**ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను మే 1వ తేదీన ఘనంగా జరుపు కోవాలని,కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గం ఈ ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం రోజున స్థానిక సిపిఎం కార్యాలయంలో బోయిని మల్లేశం అధ్యక్షతన చేర్యాల పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి గా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు ప్రపంచవ్యాప్తంగా పనిగంటల రోజుకు ఎనిమిది గంటల పనిని చేయాలని అంతకంటే ఎక్కువ చేసే ఆస్కారం లేదని పోరాటం లో విజయం సాధించుకున్న రోజు ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఉత్సవాలను ఊరూరున ఘనంగా జరుపుకోవాలని ఈ ఉత్సవాల జయప్రదానికి కార్మికులు కర్షకులు సిపిఎం శ్రేణులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, పట్టణ కమిటీ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ,తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభని విజయవంతం చేయాలి ఎమ్మెల్యే మల్లారెడ్డి

**చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభను మాజీ మేయర్ మేకల కావ్య , పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్**






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**భారత రాష్ట్ర సమితి పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా ఈనెల 27వ తేదీన వరంగల్లో జరగనున్న రజతోత్సవ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సభని విజయవంతం చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కొనియాడారు.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పర్యటించి చలో వరంగల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి వరంగల్లో జరిగే రజతోత్సవ సభలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్లు మేక లలిత యాదవ్ , ఆలూరి సంగీత, మునిగలసతీష్ ,జిట్టాశ్రీవేణి , కో ఆప్షన్ సభ్యులు శోభా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆలూరి రాజశేఖర్, నాయకులు జిట్టా శ్రీనివాసరెడ్డి, రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, పిన్నోజు సుధాకర్ చారి, బండి నవీన్ గౌడ్, మన్యం శేఖర్ బాబు, బండ కింది ప్రసాద్, ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కొరకు ఏర్పడ్డ పార్టీ బిఆర్ఎస్ పార్టీ

**మండల అధ్యక్షులు కుమార్ యాదవ్**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఈనెల 27వ తేదీన ఎల్కతుర్తి లో బిఆరెస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్న క్రమంలో గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంఈ శనివారం తేదీ 19/4/2025 న దుద్దెడ వైష్ణవి గార్డెన్లో నిర్వహించడం జరుగు తుందని మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ తెలిపాడు. శనివారంఉదయం 11:30 గంటలకు మొదలయ్యే ఈ సమావేశానికి అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి , మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు ముఖ్య నాయకులు హాజరవుతున్నందున కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని నూనె కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

# రిటైర్డ్ ఎస్సై ల్యాండ్ ని కబ్జా చేసిన మహిళ..

**మాయ మాటలు చెప్పి మోసగించిన మహిళ**
**పోలీస్ అధికారులు పైనే దుష్ప్రచారం**




**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:** తిరుపతి అర్బన్ ఎస్వీ నగర్లో కాపురం ఉంటున్న రిటైర్డ్ ఎస్సై పూల వెంకటరమణ కుమారుడు పూల గంగాధర్ లకు మాయ మాటలు చెప్పి ఇంటి స్థలం కాగితాలను ఫోర్జరీ చేసి అమ్మేసిన హేమలత. బాధితుల ఫిర్యాదు మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్లో హేమలత పైన కేసు నమోదు చేసినట్లుతెలిపారు తిరుపతి రైల్వే కాలనీలో కాపురం ఉంటున్న హేమలత అనే మహిళ గత కొద్ది కాలంగా గంగాధర్ ఫ్యామిలీతో సన్నిహితంగా ఉంటూ వాళ్ల ఫ్యామిలీ స్థితిగతులు పూర్తిగా తెలుసుకొని దురుద్దేశంతో వాళ్ళ ల్యాండ్ కొట్టేయాలని పన్నాగం పన్నింది. అందులో భాగంగా గంగాధర్ కు దగ్గర అయ్యి అతనికి మాయమాటలు చెబుతూ, గంగాధర్ తండ్రి,తల్లి ఇంటిలో లేని సమయంలో ల్యాండ్ కాగితాలు తీసుకొని,ఫోర్జరీ చేసిఅమ్మి సొమ్ము చేసుకుంది, అంతేకాకుండా ఆ సొమ్ము వాళ్లకి ఇచ్చినట్లు అబద్ధపు మాటలు చెబుతూ ఉంది.ఈ విషయమై తిరుచానూరు పోలీస్ స్టేషన్ కి పిలిచి విచారించగా పోలీస్ అధికారులు నన్ను కొట్టారంటూ మీడియాకి ఎక్కారు. హేమలత ఈ కేసును తప్పుదోవ పట్టించడానికి అధికారుల పైన నిందలు వేస్తున్నారు.మీడియా వారు అధికారులు మా పైన దయవుంచి పూర్తి విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. బాధితునికి న్యాయం చేయాలంటూ హ్యూమన్ రైట్స్ హీన, మహిళా సంఘం మహిళలు అండగా నిలిచారు.

# బిజెపి పార్టీకి వార్నింగ్ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు




**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల నిరసన సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి కేంద్రంలో అధికారంలో ఉన్నామనని ఇకపై తామేఉంటామన్న బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తన ఆధీనంలో ఉన్న ఈ డి, సి బి ఐ, ఎన్ ఐ ఏ వంటి జాతీయ దర్యాప్తు సంస్థలను తనకు ఊడిగం చేసే సంస్థలుగా మార్చుకుంటోందని మండిపడ్డారు. బిజెపి అనుసరిస్తున్న జాతీయ, ప్రజా వ్యతిరేక విధానాలను పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఇది అప్రజాస్వామికమని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బిజెపి నిజస్వరూపాన్ని బట్టబయలు చేసేలా పోరాటాలు చేస్తామన్నారు. ప్రజా చైతన్యంతో బిజెపిని గద్దె దించుతామని హెచ్చరించారు. పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయించి ఆయనను పార్లమెంటు నుంచి బయటకు పంపేందుకు కుట్ర చేశారన్నారు. తాజాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తులు జప్తు చేయడమే కాకుండా పార్టీ నేతలను కూడా జైల్లో పెట్టడానికి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్లో లింకు పెట్టి పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేయడం వెనుక బిజెపి అసలు రంగు బట్టబయలవుతోందన్నారు.కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన నేతలున్న కాంగ్రెస్ పార్టీని అక్రమ కేసులతో బెదిరించాలనుకోవడం బిజెపి మానుకోవాలన్నారు. లేని పక్షంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధమవుతుందన్నారు. దేశంలో మతతత్వ పోకడలతో అశాంతిని అబధ్రతను సృష్టించి ప్రజలు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు కల్పిస్తున్నారని విమర్శించారు పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాభూపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రజలను విభజించి పాలించడంలో బిజెపి, బ్రిటిష్ వారిని మించిపోతోందని ఆరోపించారు. ఇప్పటికే బిజెపికి వ్యతిరేకంగా యావత్ భారత ప్రజలు ఒక్కటవుతున్నారని త్వరలోనే ఆ పార్టీకి సరైన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కొత్త చట్టాలను తీసుకువచ్చి ప్రజాస్వామ్యంపై కొరడా ఝుళిపించడానికి బిజెపి సిద్ధమవుతుందన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ జాతీయ నాయకుల పై కేసులు బనాయించడం జరుగుతోందన్నారు.పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసిహులు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి ఒక్కటే కొనసాగాలన్నట్లుగా నియంతృత్వపు పోకడలకు పోతోందని ఆరోపించారు ప్రజాస్వామ్య దేశంలో. నియంతృత్వానికి తావు లేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను తప్పుడు కేసులతో బెదిరించడం, ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేయడం, కూటమి పేరుతో ప్రాంతీయ పార్టీలను లోబరుచుకోవడం బిజెపి కే సాధ్యమవుతుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలప దామోదర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు చెంగల్రాయలు, తలారి గోపి, నగర కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు తవన్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పులివర్తి నాని భూమ కరుణాకర్ రెడ్డి పై ఫైర్

**ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలతో పాటు....**
**గోశాలకు వెళ్లిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.......**



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**ఉమ్మడి చిత్తూరు జిల్లాలలోని ఎమ్మెల్యేలతో పాటుగా గోశాలకు వచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని భూమన కరుణాకర్ రెడ్డి పై మండిపాటు.. భూమన కరుణాకర్ రెడ్డి మీరు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు విసిరిన సవాల్ ని స్వీకరించి మేమందరం ఇక్కడికి వచ్చాం..నీకు దమ్ము ధైర్యం ఉంటే... నువ్వు చేసిన ఆరోపణలు నిజమైతే... మీరు గోశాలకు వచ్చి జరిగిన తప్పిదాలను నిరూపించవచ్చు..టీటీడీ ప్రతిష్టను.... హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా మీరు వ్యవహరిస్తున్నారు.కరుణాకర్ రెడ్డి నీ నీచ రాజకీయాలు మానుకో.. గతంలో మీలా రాజకీయాలు చేయం .నిర్భయంగా మీరు గోశాలకు రావచ్చు .... గోశాల కి రాకుండా నిన్ను హౌస్ అరెస్ట్ చేశారని అనవసర ప్రచారం చేసుకుంటున్నావు...నిన్ను ఎవరు అరెస్టు చేయలేదు... గోసాలకు రావడానికి ఎవరు అడ్డుకోలేదు..ఏ తప్పిదం జరిగినదో మీరు ఇక్కడకు వచ్చి నిరూపించవచ్చు..గోవుల సహజ మరణాలను రాజకీయానికి వాడుకుంటున్నావు ..దేవుడి పైన గోశాల పైన తప్పుడు ఆరోపణలను మానుకోవాలి..మీ వైసీపీ ప్రభుత్వంలో తుమ్మలగుంట చెరువును చెవిరెడ్డి కబ్జా చేయడం వల్ల తిరుపతి రూరల్ మండలం అతలాకుతమైంది...తుమ్మలగుంట చెరువుకు వెళ్లాల్సిన నీరు గోశాలలో చేరి ఎన్ని ఆవులు మృతి చెందాయో నీకు తెలియదా.... అదేవిధంగా మహిళా విశ్వవిద్యాలయంలో విద్యార్థినిలు ఎన్ని అవస్థలు పడ్డారో మీ కంటికి కనిపించలేదా.... మీరు చేస్తున్న నీచ రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు... ఇప్పటికే ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారు...మీరు టీటీడీ చైర్మన్ గా పనిచేసేటప్పుడు ఇవన్నీ జరిగాయి... మీ కండ్లకు కనిపించలేదా....అప్పుడు ఎందుకు నోరు మెదపలేదు....మీ ప్రభుత్వంలో ఏ అన్యాయాన్ని ప్రశ్నించాలన్న... మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి అడ్డుకున్నారు... మేము ఇప్పుడు అలా చేయడం లేదు....మిమ్మల్ని ఏ పోలీసు అధికారులు... ఎవరూ అడ్డుకోలేదు నువ్వు గోశాలకు వచ్చి... నువ్వు చేసిన ఆరోపణలు వాస్తవాలని నిరూపించుకో....నీ ప్రియ శిష్యుడు హరినాథ రెడ్డి తప్పిదాల వల్ల ఎన్ని గోవులు చనిపోయాయో ప్రతి ఒక్కరికి తెలుసు...2021 నుండి 2024 వరకు...మీ ప్రభుత్వంలో మీ తప్పిదాల వల్ల జరిగిన గో మరణాలు బయటపడతాయన్న ఉద్దేశంతోనే... ఈ నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ధార్మిక సంస్థ పైన నిరాధార ఆరోపణలు చేయడం తప్పు.. అని అక్కడ ఉన్న ఎమ్మెల్యేలు అందరూ వివరించారు...

# ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి...

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**
**కొంగరి వెంకట మావో**



**మనప్రజాప్రతినిధి//జనగామ:** చేర్యాల వ్యవసాయ మార్కెట్లో వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించా లని, రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారులు అర్థం చేసుకొని కాంటాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని గోదాములకు తరలించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ను సందర్శించి రైతులతో మాట్లాడిన సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ గత 15 రోజుల నుండి వ్యవసాయ మార్కెట్లో రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్కు తెచ్చి ఆరబోసుకొని పడిగాపుల పడుతున్నారని, వెంటనే మార్కెట్ అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేపట్టాలి. వెంట వెంటనే రైస్ మిల్ గోదాములోకి ధాన్యాన్ని తరలిస్తే కొత్త రైతులు మార్కెట్లోకి వచ్చే ఆస్కారం ఉంటుందని పూర్తిస్థాయిలో మార్కెట్లో స్థలం లేకుండా ధాన్యం కుప్పులతో నిండి ఉందని మార్కెట్ అధికారులు ఇదేవిధంగా కాలయాపన చేస్తే అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్ద అయ్యే అవకాశం ఉందని ఆరుగాలం ఎండనకా వాననకా రైతులు తమ పంటలను సాగు చేసి వరి ధాన్యాన్ని మార్కెట్ కు తెస్తే అమ్మడానికి 15 రోజులు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తుండడం రైతులకు ఇబ్బందికరంగా మారిందని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు,లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి రైతులకు జరుగుతున్న అన్యాయంపై నిలదీసే విధంగా ఉద్యమిస్తామని ఈ ఉద్యమాలకు రైతులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోయిన మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, మల్లయ్య, కనకయ్య, బుట్టి మల్లయ్య, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం





**ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు**
**అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్సిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్య క్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఓరుగల్లు కు మణి హారంగా పేరు పొందిన కాకతీయ విశ్వ విద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్య ఆత్మ రక్షణ



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రోజు కరాటేలో బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ అయినా తిరుపతి నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రేడింగ్ టెస్ట్ లోమంచి ప్రతిభ కనబరిచిన ఎం.డి సోయల్ , ఏ. గౌరీ ప్రసాద్ లు బ్రౌన్ బెల్టు కైవసం చేసుకోగా మిగతా కరాటే విద్యార్థుల్లో 10 మంది ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, మెరూన్ బెల్టులు సాధించారు. కరాటేలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పచ్చిమడ్ల మానస గౌడ్ చేతుల మీదుగా బెల్టులను ఉత్తరము ఆమె మాట్లాడుతూ కరాటే విద్య ఆత్మ రక్షణకోసం చాలా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కరాటే కళ అనేక దశాబ్దాలుగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. ఈ రోజుల్లో ముఖ్యంగా ఆడపిల్లలకు ,మహిళలకు కరాటే నేర్పడం వల్ల ఆత్మ రక్షణ తో పాటు మానసిక ధైర్యాన్ని కూడా అందిస్తుందని అన్నారు. శత్రువుల నుంచి తమను తాము కాపాడుకోవడానికి కరాటేను సాధన తప్పకుండా చేయాలని సూచించారు. కరాటే సాధన వల్ల ఆరోగ్యం, శరీర దృడత్వం కలుగుతుంది అన్నారు. గ్రేడింగ్ టెస్టులో బెల్టులు పొందిన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలుపుతూ మున్ముందు ఇంటర్నేషనల్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ఎన్ సి సి లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రశంసలు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎన్ సి సి సర్టిఫికేట్ పరీక్షల్లో ఉత్తీర్ణులై ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా, గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకు సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం సంస్థ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్య క్రమంలో మొత్తం 17 మంది బీటెక్ 2 వ సంవత్సరం విద్యార్థులు ఎన్ సి సి B-సర్టిఫికేట్ మరియు 6 మంది బీటెక్ 3వ సంవత్సరం విద్యార్థులు ఎన్ సి సి C-సర్టిఫికేట్ పొందారు. ఈ పరీక్షలు ఇటీవల వరంగల్‌లోని ఎల్.బి. కాలేజీలో నిర్వహించ బడ్డాయి. విద్యార్థుల్లో చాలామంది A గ్రేడ్ సాధించగా, మిగతా వారు %దీ% గ్రేడ్ సాధించారు.ఈ కార్యక్రమానికి 1(T)CTR ఎన్సీసీ వరంగల్ యూనిట్‌కు చెందిన కమాండింగ్ ఆఫీసర్ ఇన్‌ఛార్జ్ లెఫ్టినెంట్ కర్నల్ విజయ్ కుమార్ మరియు రాహుల్, జూనియర్ కమాండింగ్ ఆఫీసర్ హాజరై, విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసిన క్యాండెట్లకు సర్టిఫికెట్లు అందజేశారు.లెఫ్టినెంట్ కర్నల్ విజయ్ కుమార్ అనంతరం ఎన్ఐటి వరంగల్ డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్‌ను కలిగి, ఎన్ సి సి క్యాడెట్లు సామాజిక కార్యక్ర మాలలో చూపుతున్న సేవా భావనను కొనియాడారు.విద్యార్థులు సర్టిఫికేషన్ కోర్సులలో చూపిన అత్యుత్తమ ప్రతిభపై ప్రశంసలు గుప్పించారు. అలాగే, ఎన్ సి సి శిక్షణ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగ పడుతోందని తెలిపారు.

## తప్పుడు ర్యాంకులతో తల్లిదండ్రులను మోసగిస్తున్నారు: ఎంఈఓ కి ట్రస్మా వినతిపత్రం





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 17:**సత్తుపల్లిలో తమవి కార్పొరేట్ స్కూల్స్ అని చెప్పుకునే వారు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో 10వ తరగతి చదువు తున్న మెరిట్ విద్యార్థులను తీసుకు వచ్చి పదవ తరగతి పరీక్ష రాయించి ఆ ర్యాంకులు తమ గొప్పగా ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని గురువారం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సత్తుపల్లి ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరిట అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అనేక బ్రాంచీలు కలిగిన కార్పొరేట్ పాఠశాల వారు తమకు ఇతర బ్రాంచీలలో వచ్చిన ర్యాంకులను స్థానిక బ్రాంచ్ పేరిట ముద్రించిన కరపత్రంలో ప్రచురించి అవి తమ గొప్పగా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులు,వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆరోపించారు.పాఠ్య పుస్తకాలు, ఇతర మెటీరియల్ ఎమ్మార్పీ రేట్లు లేకుండా ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్ట్ లు, అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తూ ,విద్యార్థుల సామర్థ్యానికి మించిన పరీక్షలు పెడుతూ బదనాం చేస్తున్నారు. విద్యార్థులను క్లాసులో వదిలేసి ఉపాధ్యాయులను ఎండ, వాన ,రాత్రి అని కనికరం చూపకుండా అడ్మిషన్ల కోసం ఇళ్ల వెంట తిప్పుతున్నారు .అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం ఇస్తామని టీచర్లను వేధిస్తున్నారు.ఈ అంశాలపై విచారించి చర్య తీసుకోవాల్సిందిగా ఎంఈఓ రాజేశ్వరరావుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ బాధ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.దీనిపై విచారించి చర్య తీసుకుంటానని రాజేశ్వర రావు హామీ ఇచ్చారు.కార్పొరేట్ కరికులం పేరుతో చేసేమోసాలను నినాదాలు చేశారు.

# మేడే ను జయప్రదం చేయండి...

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ...



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను మే 1వ తేదీన ఘనంగా జరుపు కోవాలని, కార్మికులు, కర్షకులు,శ్రామికవర్గం ఈ ఉత్సవాల లో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున స్థానిక సిపిఎం కార్యాలయంలో బోయిని మల్లేశం అధ్యక్షతన చేర్యాల పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు ప్రపంచవ్యాప్తంగా పనిగంటల రోజుకు ఎనిమిది గంటల పనిని చేయాలని అంతకంటే ఎక్కువ చేసే ఆస్కారం లేదని పోరాటం లో విజయం సాధించుకున్న రోజు ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఉత్సవాలను ఊరూరున ఘనంగా జరుపుకోవాలని ఈ ఉత్సవాల జయప్రదానికి కార్మికులు కర్షకులు సిపిఎం శ్రేణులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, పట్టణ కమిటీ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప చట్టం

### హసన్ పర్తిలో ఈ నూతన చట్టంపై అవగాహన సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు





**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట సమీపం లోని బాలాజీ గార్డెన్స్లో భూ భారతి చట్టం, రైతుల చుట్టం భూ భారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గ దర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గ దర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చాలామంది నూతన భూ భారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధాన మిచ్చారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూ భారతిని తీసుకు వచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లా లోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణ ప్రదంగా చూసు కుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకు రావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు.రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకు వచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయ తీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవు తాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూ సమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని,చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయ పరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం మార్గ దర్శకాలను రైతులు ప్రజలకు తెలియ జేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్‌పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ల కు, ఆర్ ఐ లకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూ భారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించు కోవాల న్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణి లో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియ జేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణి లో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూ భారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీవో, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను తెలియజేసేందుకు కరపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయ పరమైన సేవలు అందిస్తా మన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించ నుందన్నారు. సర్వేయర్లతో పాటు లైసెన్స్డ్ సర్వేయర్ల ను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించు కునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలి

### -ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్...





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 17:**సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో డీ.జీ.ఎం సోమశేఖర్ ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సి.హెచ్.పి వర్కింగ్ ప్లేస్ లను సందర్శించి ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న జే.వి.యర్ సి.హెచ్.పి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. యాక్టింగ్ ప్రకారం ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని కోరారు.ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా పిట్ హెడ్ బాత్రూంలు , బైక్ పార్కింగ్ షెడ్ , ఆఫీస్ స్టాఫ్ ఫర్నిచర్ , క్యాంటీన్ ఫర్నిచర్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు రెస్ట్ హాల్స్ సౌకర్యం మరియు లాకర్ సదుపాయం కల్పించాలని కోరారు.ఉద్యోగులను సైలో బంకర్ నుండి సి.ఆర్.సి తీసుకెళ్ళుట కొరకు కన్వీనెన్స్ వాహనాలను సర్దుబాటు చేయాలని కోరారు. సైలో బంకర్ కు సంబంధించిన లిఫ్ట్ ను వెంటనే మరమ్మతులు చేపించాలని కోరారు. సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులను ఘనంగా రిటైర్మెంట్ సన్మానం చేయుటకు ఓపెన్ స్టేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. డీ.జీ.ఎం సోమశేఖర్ సానుకూలంగా స్పందించి సమస్యలను తమ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు , సీతారామరాజు , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , కోటేశ్వరరావు ( ఇన్చార్జి ఫిట్ సెక్రెటరీ , జే.వి.ఆర్ ఓసి ) , నాయకులు రామకృష్ణ , రమేష్ , వెంకన్న , నాగేందర్ రావు , వెంకటేశ్వర్లు , నవీన్ , రత్నాకర్ , మురళి , రమేష్ , నగేష్ , మోహన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఢీల్లీలో సోమవారం జరిగిన జైబాపు-జైభీమ్-జైసంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కనపర్తి కుమారి
















**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 17:** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా అలాగే రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతా రావు పిలుపు మేరకు మరియు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం ఏప్రిల్ 14 వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జై బాపు- జై భీమ్- జై సంవిధాన్ అనే కార్యక్రమానికి వెళ్ళి పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కనపర్తి కుమారి.ఈ సందర్భంగా మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియచేశారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వం లో ఎన్డీయే ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి విరుద్ధంగా రాజ్యాంగ సంస్థలను నీరుగారుస్తూ సాగుతోందని, భారత రాజ్యాంగం లోని చట్టాలకు తూట్లు పొడిచే చర్యలకు పాల్పడుతుందని,రాబోయే రోజుల్లో ఇది మరింత ఉధృతం చేసే అవకాశం ఉంది కనుక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై కూడా నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని,భారత దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాలు చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని అన్నారు.భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ ఆధ్వర్యం లో సోమవారం రోజు దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి తామంతా నిరసనలు వ్యక్తం చేశామని చెప్పారు.

# గిరిజన విశ్వవిద్యాలయం తొలి వీసీ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ని సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్:**సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్‌ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ని హాబ్సిగూడలో సన్మానించారు.హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు అని నేషనల్ అసెసమెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్)కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగాను పనిచేశారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ , బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ఉపసంహరించుకొనే వరకూ పోరాటం ఆగదు: నేడు శాంతియుత నిరసనలకు సత్తుపల్లి అఖిలపక్షం నేతల పిలుపు





**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 17:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామే మసీదు ఆవరణలో మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ సెక్రటరీ మహ్మద్ కమల్ పాషా ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం తక్షణమే ఉపసంహరించుకోవాలని లేదంటే వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకూ పోరాటాన్ని విడతల వారీగా కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ శుక్రవారం సత్తుపల్లి జామే మసీదులో ప్రార్థనలు ముగిసిన అనంతరం సత్తుపల్లిలో శాంతియుతంగా నిరసనలు తెలియచేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించలేక మతాల మధ్య చిచ్చు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టే పనులు చేస్తున్నారు అని, తన మనువాద పోకడలను అమలు చేస్తూ,మిత్రపక్ష పార్టీ నేతలను భయపెట్టి అహంకారంతో భారత దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నదని ఇలాంటి మనువాద కుట్రలను తిప్పి కొట్టాలని,ఇది ముమ్మాటికి భారత రాజ్యాంగం మీద జరిగిన దాడి అని ఇది ఇంతటితో ఆగదని దీనిని అడ్డుకోకపోతే భవిష్యత్తులో అన్ని మతాల వారి ఆస్తులను స్వాధీనం చేసుకుంటారు అని అన్నారు.భారత రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను ఇలాంటి నల్ల చట్టాల ద్వారా హరించే కుట్రలు జరుగుతున్నాయని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరూ సమైక్యంగా పోరాటాలు చేసి ఎదుర్కొందామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒకప్పుడు 200 ఏళ్ళు పాలించిన రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పోరాడి కూకటివేళ్లతో పెకలించి పీకి పారేసిన చరిత్ర భారతదేశ పౌరులకు ఉందని, ఇప్పుడు బిజెపి ఆర్ఎస్ఎస్ లనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం పెద్ద విషయం కాదు అని అందుకోసం ప్రతిఒక్కరూ నడుం బిగించవలసిన అవసరం ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పటణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సిపిఎం పార్టీ నేత మోరంపూడి పాండు,సిపిఐ పార్టీ నేత దండు ఆదినారాయణ,ఎంఎల్ పార్టీ నేత అమర్లపూడి శరత్ , అర్వపల్లి సందీప్ గౌడ్,పింగిలి సామేలు మరియు వివిధ పార్టీల కు చెందిన పలువురు నేతలు , ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# పేదింటి ఆడ పడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
### పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు.. నాయిని...



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం వరంగల్ పశ్చిమ నియోజక వర్గానికి సంబందించిన 86 మంది లబ్దిదారులకు రూ.28 43,500 /-ల సిఎం రిలీఫ్ ఫండ్ మరియు 96 మంది లబ్దిదారులకు 96, 11, 136 కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో లబ్ధిదారులకు అందించారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూ వరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు పేదింటి ఆడ పడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాం లో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాం లో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగు తుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, మహమ్మద్ అబుబాకర్ చీకటి ఆనంద్, బంక సరళ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, కాజిపేట తహసిల్దార్ భావ్ సింగ్, పల్లె రాహుల్ రెడ్డి, గాండ్ల స్రవంతి, అనుకోటి పున్నం, పూర్ణ, కుమార్ యాదవ్, మనోహర్, ఎర్ర మహేందర్, శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై అవగాహన సదస్సు

### నేరేడు చర్ల లో భూభారతిపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి
### కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్
### బిభూ భారతి చట్టం-2025 సామాన్యుడికి సరళంగా,సులభంగా అర్థం అయ్యేలా రూపొందించారు
### బిభూ భారతి చట్టం -2025 ను నిపుణులు, మేధావులు,రిటైర్డ్ ఉద్యోగులు,ప్రజల సలహాలతో సరళంగా, సులభంగా రూపొందించారు
### బిడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగింది
### బిప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు
### బిసమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చ





**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్ డివిజన్:**గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఫ్రైడ్ కన్వెన్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ గీతాలాపన చేసిన తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) నియమించబోతున్నారని తెలిపారు.భూ భారతి చట్టం-2025 ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.

**సెక్షన్ 13 ద్వారా గ్రామ రెవిన్యూ రికార్డులు**

గతంలో రికార్డులు జమబంది చేసే వారని ధరణి లో రద్దు చేసారని ఇప్పుడు ప్రతి సంవత్సరం గ్రామ లెక్కలలో మ్యుటేషన్ జరిగిన ప్రతి సారి మార్పులు జరుగుతాయి.అలాగే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.భూమిలకు ఆధార్ వల్లే భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలి పారు.
రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.

**సెక్షన్ 4 ద్వారా (1971 ఆర్ ఓ ఆర్ చట్టం)**

రికార్డులో తప్పుల సవరణ, భూమి పై ఉండి రికార్డులో నమోదు లేకపోతె దరఖాస్తు చేసుకోవాలని, ధరణిలో ఈ అవకాశం లేదని తెలిపారు.సెక్షన్ 5 ద్వారా వ్యవసాయ భూముల కొనుగోలు, గిఫ్ట్, తనఖ బదిలీ లు, బాగపంపకాలు ద్వారా తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి మ్యుటేషన్ చేసి హకులు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకం జారీ చేస్తారు.స్లాట్ బుకింగ్ సామాన్యులు కూడా బుక్ చేసే విధంగా ఈ చట్టం రూప్టొండించారు.

**సెక్షన్ 7**

వారసత్వంగా వచ్చిన భూములు పౌతి చేసేటప్పుడు కుటుంబ సభ్యులకి నోటీసులు జారీ చేసి వారం వెయిటింగ్ పీరియడ్ ఉంటుందని ఈ సమయంలో కుటుంబ సభ్యులు అభ్యంతరాలు చేయవచ్చు అని ఏమి అభ్యంతరాలు లేకపోతే తహసీల్దార్ మ్యుటేషన్ చేస్తారని ఒకవేళ తహసీల్దార్ మ్యుటేషన్ చేయకపోతే 30 రోజులలో ఆటోమేటిక్‌గా డీముడ్ మ్యుటేషన్ జరుగుతుందని తెలిపారు.

**సెక్షన్ 8**

ద్వారా సివిల్ రెవిన్యూ కోర్ట్,లోక్ అదాలత్ అసైన్మెంట్, 38 ఈ, 13 బి, ఓ ఆర్ సి, సేల్ సర్టిపికెట్ మొదలగు వాటి గురించి ఆర్ డీ ఓ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.సెక్షన్ 6 ద్వారా సాదా బైనమా ద్వారా క్రమబద్ధికరణ 2014 జూన్ 2 కంటే ముందు సాదా కాగీతం ద్వారా కొనుగోలు చేసిన వారు భూమి పై 12 సం. లు కబ్జా లో ఉండి 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న వారు ఆర్ డీ ఓ విచారణ చేసి ప్రస్తుత స్టాంప్ డ్యూటీ చెల్లించి హక్కుల రికార్డ్ లో నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారు.

**సెక్షన్ 15 ద్వారా అప్పీల్ వ్యవస్థ**

తహసీల్దార్ లు చేసిన మ్యుటేషన్ లపై ఆర్ డీ ఓ కి, ఆర్ డి ఓ చేసిన మ్యుటేషన్ లపై కలెక్టర్ కి అప్పీల్ చేసుకోవచ్చు అని తెలిపారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదు కోర్ట్ లను ఆశ్రయించాల్సిందే.భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి కలెక్టర్ వివరించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలు కలెక్టర్ కార్యాలయ చుట్టూ తిరిగారని అప్పుడు అధికారులు ఏమి చెయలేకపోయారని ధరణి వైఫల్యాలు సరిదిద్ది పారదర్శకంగా గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా భూ భారతి చట్టం ఏప్రియల్ 14 నాడు ప్రారంభం జరిగిందని సాధాబైనామా ధరఖాస్తులు ధరణిలో పరిస్కారం కాలేదని భూ భారతిలో నేరేడుచర్ల మండలంలో 1126 సాధాబైనామ ధరఖాస్తులు పరిశీలించి క్రమబద్ధికరిస్తామని గతంలో గ్రామ స్థాయి లో వి ఆర్ ఓ, వి ఆర్ ఎలుండెవరని ధరణి అమలు తర్వాత గ్రామాలలో అధికారులు లేరని ఇప్పుడు రెవిన్యూ వ్యవస్థ ని పటిష్ఠ పర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్య లు గ్రామ స్థాయి లో పరిస్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో. రైతుల భూమి రికార్డులలో భద్రంగా ఉంటుందని,ప్రజలు కోర్ట్ లు చుట్టూ తిరగకుండా అప్పీల్ వ్యవస్థ రూపొదించరని తెలిపారు. రెవిన్యూ అధికారులు ప్రజలకి సహకరిస్తు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ శ్రీనివాసులు ,తహసీల్దార్ సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,పి ఎ సి ఎస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కూనంనేని సమక్షంలో సిపిఐ లో చేరిక



**హిమాయత్ నగర్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన మాజీ ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగం చారి ఈరోజు హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటిపాముల వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సమక్షంలో సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా రాయబండి పాండురంగాచారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో రాష్ట్రంలో బీసీ ఉద్యమాలు ఉవ్వెత్తున నడుస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో రాయబండి పాండురంగం చారి తిరిగి మాతృ సంస్థలో చేరాలని నిర్ణయించుకోవడం హర్షనీ యమని, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీసీ హక్కుల సాధన సమితి కమిటీలు వేయాలని అనంతరం రాష్ట్రంలోని 117 నియోజకవర్గాల్లో బీసీ హక్కుల సాధన సమితి కమిటీలు వేసి క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు లొడంగి శ్రవణ్ కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి అంజయ్య నాయక్ ఉన్నారు

# మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:**ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం తూంకుంత మున్సిపాలిటీ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జై బాబు,జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ .తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎం ఏ.ఫహీం , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహుల్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అదనపు కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు......





**మన ప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కు నూతనంగా మంజూరు అయిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తులు, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజన లతో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్, జిల్లా ఎస్పీ నరసింహ, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జీలు జిట్టా శ్యాం కుమార్, సురేష్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ, అతను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు గవర్నమెంట్ లీడర్లు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై ఆ భాషలోనే సంతకం- రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం



2026లో తమిళనాడులో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో బీజేపీ, డీఎంకే మధ్య చెలరేగిన భాష వివాదం తారా స్థాయికి చేరింది. ఉపాధి అవకాశాల పెంపుకోసం మేం కృషి చేస్తున్నామని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఓవైపు చెబుతుండగా.. మరోవైపు హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.తమిళ భాషే ప్రధాన లక్ష్యంగా తమిళనాడులోని స్టాలిన్ సర్కార్ ఎన్నికల బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలోనే పలు సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే వాణిజ్య సంస్థలు, రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్ లో బోర్డులు తమిళ భాషలోనే ఉండాలని.. లేదంటే జరిమానా విధిస్తామని కీలక ఆదేశాలు జారీ చేసింది. తాజాగా మరో అడుగు ముందుకేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమిళంలోనే సంతకం పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జీవో జారీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది స్టాలిన్ సర్కార్.ఇక ఇటీవల తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ రామేశ్వరంలోని పంబన్ బ్రిడ్జిని ప్రారంభించారు. ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రభుత్వంపైనా తీవ్ర విమర్శలు చేశారు. డీఎంకే నేతలు ఎవరూ కూడా తనకు రాసే లేఖల్లో తమిళంలో సంతకాలు చేయరని ఎద్దేవా చేశారు. తమిళ భాష పట్ల మీకు గౌరవం ఉంటే తమిళంలో సంతకం చేయడం నేర్చుకోవాలని విమర్శించారు. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేయడం సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.తమిళనాడులో హిందీ భాషను రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్టాలిన్ సర్కార్ విమర్శలు చేస్తోంది. దీంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ భాష వివాదం కీలకంగా మారనున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.